ఆదివారం (మాగజైన్) నవ సారంతరంగాల వేదిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-11-2025,సోమవారం

# ఈరోజు ఏపీ కేబినెట్ భేటీ.. పలు కీలక అంశాలపై చర్చలు



.రాష్ట్రానికి సుమారు లక్ష కోట్లు విలువైన పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలపనుంది.

.రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై తుది నిర్ణయం

.7,500 కోట్ల రుణం తీసుకునేందుకు అవసరమైన అనుమతిని కూడా కేబినెట్ ఇవ్వనుంది.

**విజయవాడ, నవంబర్10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ, పరిపాలనా వర్గాల దృష్టి ఈరోజు జరగనున్న ముఖ్యమైన కేబినెట్ సమావేశంపై కేంద్రీకృతమైంది. మరికొన్ని గంటల్లో ప్రారంభం కానున్న ఈ సమావేశం రాష్ట్ర భవిష్యత్తు దిశలో కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. సీఎం ఆధ్వర్యంలో జరగనున్న ఈ భేటీకి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుతో పాటు జిల్లాల పునర్వ్యవస్థీకరణ, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు సహా పలు కీలక అంశాలపై మంత్రిమండలి చర్చించనున్నారు. అలాగే పలు సంస్థలకు భూముల కేటాయింపులపైనా నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సెక్రటేరియట్‌లో కేబినెట్ భేటీ జరగనుంది. విశాఖ వేదికగా నవంబర్ 14,15న జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సుపై కేబినెట్ ప్రధానంగా చర్చించనుంది. ఈసదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా పలు కంపెనీల ప్రతినిధులు హాజరుకానుండటంతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సదస్సు ఏర్పాట్లను ఇప్పటికే మంత్రులకు అప్పగించారు సీఎం చంద్రబాబు. ఈ నేపథ్యంలో ఇవాళ్టి కేబినెట్‌లో ఏర్పాట్లపై మంత్రులను వివరాలు అడిగి తెలుసుకోవడంతోపాటు పలు కీలక సూచనలు చేయనున్నారు. అలాగే రాష్ట్రానికి సుమారు లక్ష కోట్లు విలువైన పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. అంతేకాకుండా పలు సంస్థలకు భూ కేటాయింపులకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశంఉంది. మొంథా తుఫాన్‌ప్రభావం. దాని వల్ల జరిగిన నష్టం అంచనాలు, బాధితులకు అందించాల్సిన పరిహారంపై కూడా కేబినెట్ సమావేశంలో చర్చ జరగనుంది. రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై తుది నిర్ణయం దీంతో పాటు పనులు కోసం నుంచి 7,500 కోట్ల రుణం తీసుకునేందుకు అవసరమైన అనుమతిని కూడా కేబినెట్ ఇవ్వనుంది. ఈ కేబినెట్ భేటీలో అత్యంత కీలకంగా పరిగణించదగిన అంశంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై తుది నిర్ణయం ఒకటి. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు జిల్లాల విభజన చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఈ అంశంపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగి ఒక నిర్ణయం తీసుకుంది కూడా. ఆ సబ్ కమిటీ నివేదిక ప్రకారం జిల్లాల విభజనపై కేబినెట్ తుది నిర్ణయం తీసుకోనుంది. మొత్తంగా. వీటన్నిటితో పాటు మరికొన్ని అంశాలపైనే కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.



# గీత రచయిత అందెశ్రీ కన్నుమూత

**హైదరాబాద్, నవంబర్10:** తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ"గీతానికి రూపకల్పన చేసిన ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) ఇక లేరు. హైదరాబాద్‌లోని తన నివాసంలో గురువారం రాత్రి ఆయన తీవ్ర అస్వస్థతకు గురై తుదిశ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన్ను వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తెలంగాణకు స్వరమిచ్చిన కవి అందెశ్రీ కలం నుంచి జాలువారిన"జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తించిన విషయం తెలిసిందే. తన పాటలు, రచనలతో ఆయన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో ఆయన గీతాలు ప్రజల్లో స్ఫూర్తిని రగిలించాయి. ఎటువంటి పాఠశాల విద్య అభ్యసించకుండా, కేవలం తన ప్రతిభతోనే గొప్ప కవిగా అందెశ్రీ పేరు తెచ్చుకున్నారు. ఆయన రాసిన మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అనే గీతం తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ పాట ఆయనకు విస్తృతమైన కీర్తిని తెచ్చిపెట్టింది. అందెశ్రీ మృతి పట్ల పలువురు ప్రముఖులు, సాహితీవేత్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన మరణం తెలుగు సాహిత్య లోకానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.



## బంగారం కొనుగోలు వారికి ఇవాళ మంచి వార్త

**న్యూఢిల్లీ, నవంబర్10:** దేశంలో బంగారం ధరలు గతకొన్ని రోజులుగా హెచ్చు తగ్గులతో కొనసాగుతున్నాయి. బంగారంతో పాటు వెండిరేట్లు కూడా మార్పులకు లోనవుతున్నాయి. గత వారం రోజుల్లో 24 క్యారెట్ బంగారం ధర దాదాపు 980 వరకు తగ్గగా, 22 క్యారెట్ బంగారం ధర 1,160 వరకు తగ్గింది. విశ్లేషకుల ప్రకారం, యూఎస్ డాలర్ బలపడటం మరియు ఫెడరల్ రిజర్వ్‌వడ్డీ రేట్లపై వేచిచూసే విధానం బంగారంపై డిమాండ్‌నుతగ్గించాయి. 10/11/25) బంగారాన్ని సాధారణంగా సురక్షిత పెట్టుబడిగా పరిగణిస్తారు, కాబట్టి అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు దాని ధరలపై నేరుగా ప్రభావం చూపుతాయి. బంగారం కొనుగోలు చేసే వారు, మార్కెట్లో నేటి తాజా ధరలను తెలుసుకుని కొనుగోలు చేయడం మంచిది. వెండి ధర నవంబర్ 10న వెండి కిలో ధర1,52,400 గా నమోదు అయింది. ఇటీవల వెండి ధరలో కూడా తగ్గుదల కనిపించింది.


# సీఎం చంద్రబాబు ఆదేశాలతో డ్రగ్స్ డాన్ అరెస్ట్



**విజయవాడ, నవంబర్10:** ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్ మహమ్మారిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన యుద్ధంలో పోలీసులకు కీలక విజయం లభించింది. సీఎం ఆదేశాలతో డ్రగ్స్ ముఠాలపై ప్రత్యేక నిఘా పెట్టిన ఏపీ పోలీసులు, మోస్ట్ వాంటెడ్ డ్రగ్ తయారీదారు మడ్డి అలియాస్ మధుసూదన్ రెడ్డిని బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారు. బెంగళూరు కేంద్రంగా కార్యకలాపాలు అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లెకు చెందిన మధుసూదన్ రెడ్డి, బెంగళూరు కేంద్రంగా తన కార్యకలాపాలను నిర్వహిస్తున్నాడు. తెలుగు రాష్ట్రాల్లోని యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. ఇందుకోసం ప్రత్యేకంగా డ్రాప్ పాయింట్లు ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడి కదలికలపై కొంతకాలంగా నిఘా ఉంచిన పోలీసులు, పక్కా సమాచారంతో బెంగళూరులో అతడిని పట్టుకున్నారు. ముందస్తు అరెస్టులు, దర్యాప్తు పురోగతి గత సెప్టెంబర్ నెలలో, బెంగళూరు నుంచి విశాఖపట్నం డ్రగ్స్ తరలిస్తున్న శ్రీవాత్సవ్, హవి అనే ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులను పోలీసులు విజయవాడలో అరెస్ట్ చేశారు. ఈ కేసు విచారణలో మడ్డి పేరు బయటకు వచ్చింది. అప్పటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన మడ్డి కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేయగా, ఎట్టకేలకు అరెస్ట్ చేయడంతో ఈ కేసులో కీలక పురోగతి లభించినట్లయింది. ప్రస్తుతం మడ్డిని విచారణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్నారు. అతడిని విచారిస్తే డ్రగ్స్ నెట్‌వర్క్‌కు సంబంధించిన మరిన్ని కీలక విషయాలు, సూత్రధారుల వివరాలు వెలుగులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ను సమూలంగా నిర్మూలించాలన్న ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు కొనసాగుతాయని పోలీసు వర్గాలు తెలిపాయి.

# మరింత పెరగనున్న చలి తీవ్రత

**హైదరాబాద్, నవంబర్10:** తెలంగాణలో చలి తన ప్రభావాన్ని చూపిస్తోంది. ఉత్తర, ఈశాన్య దిశల నుంచి వీస్తున్న చల్లనిగాలుల ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం, రానున్న మూడు రోజుల్లో చలి మరింత తీవ్రతరంగా మారే అవకాశం ఉంది. సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గవచ్చని అధికారులు తెలిపారు. ఈ సీజన్‌లో అధిక వర్షపాతం నమోదవడం, ప్రస్తుతం ఉత్తర భారతదేశం నుంచి వీస్తున్న చల్లనిగాలుల ప్రభావం కారణంగా చలి తీవ్రత పెరిగిందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. పగటిపూట గాలిలో చల్లదనం, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గడం గమనించవచ్చు. పగటిపూట కూడా చలి



తగ్గకపోవడంతో హనుమకొండలో ఉష్ణోగ్రత 16 డిగ్రీలకు, పటాన్‌చెరులో 13.2 డిగ్రీలకు, మెదక్‌లో 1.1డిగ్రీలకు పడిపోయింది. హైదరాబాద్‌లో >>2




## ఏపీలో డ్రైవింగ్ లైసెన్స్ ప్రక్రియలో పెద్ద మార్పు

**విజయవాడ, నవంబర్10:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్రైవింగ్ లైసెన్సుల జారీ విధానంలో కీలక మార్పులు చేపట్టింది. సరైన శిక్షణ లేకుండా లైసెన్స్ పొందడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని గుర్తించిన రవాణా శాఖ, ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ఆధారంగా సంస్కరణలు చేపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 53 డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లు, 5 ప్రాంతీయ డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ సెంటర్లలో శిక్షణపూర్తి చేసినవారికి ఇక పైఆర్టీఏ కార్యాలయంలో డ్రైవింగ్ టెస్ట్ ఇవ్వాల్సిన అవసరం ఉండదు. శిక్షణ సర్టిఫికెట్ ఆధారంగా >>2

# సెకండరీ ఆస్పత్రులకు వైద్యుల కేటాయింపు




**విజయవాడ, నవంబర్10:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యులకొరతను నివారించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పీజీ విద్యను పూర్తి చేసుకున్న 227 మంది వైద్యులకు రాష్ట్రవ్యాప్తంగా 142 సెకండరీ ఆస్పత్రుల్లో పోస్టింగ్‌లు ఇచ్చినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రభుత్వ వైద్యసేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈనియామకాలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఇన్‌సర్వీస్ కోటాలో 12 వేర్వేరు విభాగాల్లో పీజీ పూర్తి చేసిన ఈ వైద్యులను కౌన్సెలింగ్ ద్వారా పారదర్శకంగా కేటాయించినట్లు మంత్రి వివరించారు. వీరిలో 33 ఏరియా ఆస్పత్రుల్లో 60 మంది, ఏడు జిల్లా ఆస్పత్రుల్లో 10 మంది, రెండు ఎంసీహెచ్ ఆస్పత్రుల్లో ఇద్దరు స్పెషలిస్టులకు పోస్టింగ్‌లు ఇచ్చారు. అత్యధికంగా గూడూరు ఏరియాఆస్పత్రికి నలుగురు స్పెషలిస్టులను కేటాయించారు. వీరిలో చిన్నపిల్లలవైద్యుడు, రేడియాలజిస్ట్, చర్మవ్యాధి నిపుణుడు, పాథాలజిస్ట్ ఉన్నారు. నియమితులైన 227 మందిలో గైనకాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల్లో 35 మంది చొప్పున, జనరల్ సర్జరీలో 30 మంది, మత్తు వైద్యులు 26 మంది, చిన్నపిల్లల వైద్య నిపుణులు 25 మంది, ఎముకల వైద్యులు 18 మంది, రేడియాలజిస్టులు 17 మంది, కంటి, ఈఎన్‌టీ వైద్య నిపుణులు కూడా ఉన్నారు. 202223లో ఇన్‌సర్వీస్ కోటాలో పీజీ కోర్సుల్లో చేరిన 257 మంది పీహెచ్‌సీ వైద్యులు ఇటీవల తమ కోర్సులు పూర్తి చేశారు. వారిలో 227 మందిని సెకండరీ ఆస్పత్రుల్లో నియమించగా, ఖాళీలు లేకపోవడంతో మిగిలిన 30 మందికి డీఎంఈ పరిధిలోని ఆస్పత్రుల్లో ట్యూటర్లుగా అవకాశం కల్పించినట్లు మంత్రి తెలిపారు.

# రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ భారీ విరాళాలు

**తిరుమల, నవంబర్10:** రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేశ్‌అంబానీ మరోసారి తన దాతృత్వాన్ని చూపించారు. ఆదివారం ఆయన ఒక్కరోజులోనే మూడు ప్రధానఆలయాలను సందర్శించి, రూ.165కోట్లకు పైగా విరాళాలు ప్రకటించారు. తిరుమలలో అన్నప్రసాదం ట్రస్టుకోసం రూ.100కోట్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నిధులతో ప్రతి రోజు సుమారు రెండులక్షల మంది భక్తులకు అన్నప్రసాదం అందించే ఆధునిక వంటశాలను నిర్మించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో ఈ సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తమకు గౌరవంగా భావిస్తున్నట్లు రిలయన్స్ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. తొలివిడతగా రూ.15కోట్ల చెక్కును తర్వాత ఆయన రాజస్థాన్‌లోని నాథ్‌ద్వారా ఆలయాన్ని సందర్శించి, భక్తుల సౌకర్యార్థం యాత్రికుల సముదాయ నిర్మాణానికి రూ.50 కోట్లకు పైగా విరాళం ప్రకటించారు. తొలి విడతగా రూ.15 కోట్ల చెక్కును అందజేశారు. అనంతరం కేరళలోని గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయంలో పూజలు నిర్వహించి, దేవస్థానం ఆధ్వర్యంలో



నిర్మాణంలో ఉన్న మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రికి రూ.15 కోట్ల మొదటి విడత విరాళం అందజేశారు. ఒకే రోజులో మూడు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలకు విరాళాలు ప్రకటించిన అంబానీ చర్య సామాజిక వర్గాల్లో ప్రశంసలు అందుకుంటోంది.

# చక్రాల క్రింద నలిగిపోయిన 8 ఏళ్ల బాలుడు

**హైదరాబాద్, నవంబర్10:** గ్రేటర్ హైదరాబాద్‌లోని శాస్త్రీపురం ప్రాంతంలో జరిగిన రోడ్డుప్రమాదం హృదయ విదారకంగా మారింది. రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న ఎనిమిదేళ్ల బాలుడు వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని సయ్యద్ రియాన్ ఉద్దీన్‌గా పోలీసులు గుర్తించారు. సమాచారం ప్రకారం, రియాన్ ఉద్దీన్ తన స్నేహితులతో కలిసి రోడ్డుపై నడుస్తుండగా యూటర్న్ తీసుకుంటున్న లారీ డ్రైవర్ నిరక్ష్యంగా వాహనాన్ని నడపడంతో ఈ ప్రమాదం జరిగింది. లారీ చక్రాల కింద పడి బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలి పరారయ్యాడు. ఘటనను చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల స్పందన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. >>2

## ఏపీలో డ్రైవింగ్ లైసెన్స్ ప్రక్రియలో పెద్ద మార్పు

>> నేరుగా లైసెన్స్ జారీ అవుతుంది. రెండు చక్రాలు, నాలుగు చక్రాలు, భారీ వాహనాల డ్రైవింగ్‌కు సంబంధించిన ప్రాక్టికల్ శిక్షణ, రోడ్డు భద్రతా నియమాలు, సిమ్యులేటర్ ప్రాక్టీస్ వంటి అంశాలు ఇందులో భాగంగా ఉంటాయి. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న ఆర్‌డీటీసీల్లో లైసెన్స్ నేరుగా పొందే అవకాశం ఉంటుంది. ప్రతి డీటీసీ ఏర్పాటుకు కనీసం రెండు ఎకరాల భూమి అవసరమవుతుండగా, కేంద్ర ప్రభుత్వం మొత్తం వ్యయంలో 85 శాతం (గరిష్ఠంగా రూ.2.5 కోట్లు) ఆర్థిక సాయం అందిస్తుంది. ఆర్‌డీటీసీ కోసం మూడు ఎకరాల భూమి అవసరం కాగా, ఒక్కో కేంద్రానికి రూ.5 కోట్ల వరకు నిధులు మంజూరు చేస్తుంది. ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు తమ జిల్లా కలెక్టర్లకు జనవరి చివరి వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. ఇప్పటికే కొన్ని జిల్లాల నుంచి దరఖాస్తులు అందగా, అనంతపురం జిల్లాలోని ఒక కేంద్రానికి ఆమోదం లభించింది. ఫిబ్రవరిలో కేంద్రానికి తుది ప్రతిపాదనలు పంపి, వచ్చే ఏడాదిలో ఈ కేంద్రాలను ప్రారంభించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది.

## మరింత పెరగనున్న చలి తీవ్రత

>> 16.9 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే ఆదిలాబాద్‌లో 14.2, హయత్‌నగర్‌లో 15.6డిగ్రీలు నమోదయ్యాయి. పగటిపూట కూడా చలి తగ్గకపోవడంతో రామగుండం, నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి.

## చక్రాల క్రింద నలిగిపోయిన 8 ఏళ్ల బాలుడు

>> ప్రాథమిక దర్యాప్తులో డ్రైవర్ నిరక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. పరారీలోఉన్న డ్రైవర్‌కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ ప్రమాదంతో శాస్త్రీపురం ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. చిన్నారి రియాన్ ఉద్దీన్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీటి మునిగారు. రద్దీ ప్రాంతాల్లోభారీ వాహనాల వేగాన్ని నియంత్రించక పోవడంవల్లే ఇలాంటిఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తూ, అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## స్పీకర్‌పై కేటీఆర్ ధిక్కార పిటిషన్



**హైదరాబాద్, నవంబర్08:** తెలంగాణ శాసనసభ స్పీకర్ జి.శివ ప్రసాద్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టులో ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లపై ఇప్పటివరకు నిర్ణయం తీసుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జూలై 3న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, పార్టీని వీడి వెళ్లిన ఎమ్మెల్యేలపై మూడు నెలల వ్యవధిలో చర్యలు తీసుకోవాల్సి ఉందని గుర్తు చేశారు. కానీ ఇప్పటికీ 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కేసులపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేటీఆర్‌పిటిషన్‌లో పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో అత్యవసర విచారణ కోరిన కేటీఆర్ స్పీకర్ కోర్టు ఆదేశాలను ధిక్కరించారని ఆరోపిస్తూ, ఈకేసును అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని కేటీఆర్ సుప్రీంకోర్టును అభ్యర్థించారు. బీఆర్ఎస్ తరఫున న్యాయవాది ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్‌గవాయ్ ధర్మాసనంలోప్రస్తావించారు. సీజేఐ గవాయ్ ఈ పిటిషన్‌పై వచ్చే సోమవారం విచారణ జరుపుతామని తెలిపారు. నవంబర్ 23నగవాయ్ పదవీ విరమణ చేయనున్నందున, ఈ కేసు అప్పటివరకు సాగవచ్చని న్యాయవాది మోహిత్‌రావు తెలిపారు. దీనిపై సీజేఐ మాట్లాడుతూ, నవంబర్ 24 తర్వాత కూడా సుప్రీంకోర్టు ఉంటుంది కదా" అంటూ వ్యాఖ్యానించారు. జూలై తీర్పు తర్వాత కూడా చర్యలు లేవు గతంలో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద్ తదితరులు కూడా ఇదేఅంశంపై సుప్రీంకోర్టునుఆశ్రయించారు. రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ ప్రకారం పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ మూడు నెలలలో నిర్ణయం తీసుకోవాలని జూలై 31న సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే, ఆగడువు ముగిసినాఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో బీఆర్ఎస్ నేతలు మరోసారి న్యాయపోరాటం ప్రారంభించారు.

## భారత్ కు హాని చేయడమే పాక్ లక్ష్యం: మోహన్ భగవత్



**న్యూఢిల్లీ, నవంబర్10:** భారత్ ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటుందని, పొరుగు దేశాలతో సఖ్యతతో మెలగాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. అయితే, పొరుగు దేశమైన పాకిస్థాన్ మాత్రం మనతో శాంతియుతంగా ఉండాలని అనుకోవడం లేదని ఆయన ఆరోపించారు. భారత దేశానికి హాని కలిగించడం ద్వారానే పాక్ సంతృప్తి చెందుతుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో మనం ఎల్లప్పుడూ శాంతి కోరుకోవడం సరికాదని, పాక్‌కు అర్థమయ్యే భాషలోనే జవాబు ఇవ్వడం మంచిదని ఆయన స్పష్టం చేశారు. శాంతిని కోరుకోని వారికి అశాంతిని రుచి చూపించాలి మోహన్ భగవత్ మాట్లాడుతూ, పాకిస్థాన్‌కు నష్టం కలిగేలా ప్రతిసారీ ఓడిస్తూనే ఉండాలని చెప్పారు. అప్పుడు పాక్ శాశ్వతంగా పశ్చాత్తాపం చెందక తప్పదని అన్నారు. శాంతిని కోరుకోని వారికి అశాంతిని రుచి చూపించడం ద్వారానే బుద్ధి చెప్పాలని అన్నారు. 1971లో భారత సైన్యం ధాటికి పాకిస్థాన్ 90 వేల మంది సైనికులను కోల్పోయిందని, అయినా సరే ఆ దేశ పాలకులకు బుద్ధి రాలేదని ఆయన విమర్శించారు. పాక్‌కు భగవత్ హితవు, దేశానికి సూచన భారత్‌ను తాము చేయగలిగింది ఏమీలేదని పాక్‌కు అర్థమయ్యే వరకు ప్రతి దాడి చేయాలని మోహన్ భగవత్ సూచించారు. సరిహద్దుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పాక్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిజాయతీగల స్నేహితుడిగా భారత్‌కు సహకరిస్తేనే మీకు మేలు కలుగుతుందని పాకిస్థాన్‌కు ఆయన హితవు పలికారు.

## పల్నాడు జిల్లాలో బస్సు ప్రమాదం - అప్రమత్తతతో తప్పిన పెద్ద ప్రమాదం




**విజయవాడ, నవంబర్10:** ఆంధ్రప్రదేశ్‌లో మరో బస్సు ప్రమాదం తృటిలో పెద్ద ప్రమాదంగా మారింది. పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం రెడ్డిగూడెం వద్ద ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగింది. హైదరాబాద్ నుంచి బాపట్ల దిశగా ప్రయాణిస్తున్న ఒకప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి రోడ్డుపక్కకు దూసు కెళ్లి ఒరిగిపోయింది. సమాచారం ప్రకారం, ఆ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. బస్సు రోడ్డు పక్కన ఉంచిన పెద్ద డ్రైనేజ్ పైపులను ఢీకొట్టి ఆగిపోయింది. బస్సు లో ఉన్నప్రయాణికులు ఒక్కసారిగాషాక్‌కుగురయ్యారు. అయితే, డ్రైవర్‌చాకచక్యంగా వ్యవహరించడం, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండడంతో పెద్దప్రమాదం తప్పింది. బస్సు ఒరిగిపోవడంతో భయాందోళనకు గురైన ప్రయాణికులు అత్యవసర ద్వారం ద్వారా బయటకు దూకి తమ ప్రాణాలు రక్షించుకున్నారు. మొత్తం 30 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు. అదృష్టవశాత్తు ఎవరికీ గాయాలు కాలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనుల సమయంలో భద్రతా చర్యలు పాటించకపోవడమే ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. స్థానికులు చాకచక్యంతో సహాయం బస్సు ఒరిగిపోవడం గమనించిన స్థానికులువెంటనే పరుగునవచ్చి ప్రయాణికులను బయటకు తీసే పనిలో సహకరించారు. ఎవరూ గాయపడకపోవడంతో గ్రామంలో ఊరట నెలకొంది. అయితే ఈ ఘటన రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు లేవనెత్తింది.

## ఏపీలో 1.64 లక్షల హెక్టార్లలో పంట నష్టం

**హైదరాబాద్, నవంబర్08:** మొంథా తుఫాన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపింది. రాష్ట్రవ్యాప్తంగా 24 జిల్లాల్లో మొత్తం 1,64,505 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ ప్రకటించింది. ముఖ్యంగా కృష్ణా, కోనసీమ, కాకినాడ జిల్లాలు ఎక్కువ నష్టాన్ని చవిచూశాయి. ఎక్కడ ఎంత పంట నష్టం? కృష్ణా జిల్లా: 31,000 హెక్టార్లు కోనసీమ జిల్లా:29,537 హెక్టార్లు కాకినాడ జిల్లా:21,422 హెక్టార్లు అదనంగా గుంటూరు, తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాల్లో కూడా పంటలకు గణనీయమైన నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. కేంద్ర బృందం పర్యటన తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు నేతృత్వంలోని 8 మంది సభ్యుల బృందం ఈరోజు మరియు రేపు 6 జిల్లాల్లో పర్యటించనుంది. ఈ బృందం స్థానిక రైతులతో, జిల్లా అధికారులతో సమావేశమై పంట నష్టంపై కేంద్రానికి నివేదిక సమర్పించనుంది. పంటలు నీటమునిగిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వరి, మిర్చి, వేరుశెనగ, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతులు చెబుతున్నారు. తుఫాన్ ప్రభావంతో మౌలిక సదుపాయాలు కూడా దెబ్బతినడంతో రవాణా, మార్కెట్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. రైతుల నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాలని రైతు సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నష్ట నివేదిక సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించేందుకు



ఏర్పాట్లు చేస్తోంది. అదేవిధంగా, మరో అల్పపీడనం శ్రీలంక సమీపంలో కూడా వచ్చే నాలుగు నుంచి ఐదు రోజుల్లో ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. దీని ప్రభావంతో దక్షిణ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కూడా వర్షాలు పడవచ్చని అంచనా. ప్రభుత్వం ఇప్పటికే సంబంధిత జిల్లాల కలెక్టర్లు, విపత్తు నిర్వహణ బృందాలను అప్రమత్తం చేసింది. గత తుఫాను కారణంగా దెబ్బతిన్న మౌలిక వసతులు ఇంకా పునరుద్ధరణలోనే ఉండటంతో, కొత్త తుఫాను ప్రభావం మరింత సవాళ్లు తెచ్చే అవకాశముంది. ప్రజలు అధికారుల సూచనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని, వాతావరణ అప్‌డేట్స్ పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రేపే జూబ్లీహిల్స్ పోలింగ్




**హైదరాబాద్, నవంబర్10:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు ఉదయం నుంచి పోలింగ్ ప్రారంభం కానున్నందున, ఓటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ తెలిపారు. మొత్తం 4 లక్షలకు పైగా ఓటర్లు ఉండగా, ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు 58 మంది పోటీదారులు రంగంలో ఉన్నారు. ఈసారి ఓటింగ్ శాతం 50 దాటేలా ప్రతి ఓటరును తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పోలింగ్ సమయాన్ని సాయంత్రం 6 గంటల వరకు పొడిగించారు. మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆకస్మిక మరణంతో ఖాళీ అయిన స్థానం భర్తీకి ఈ ఉపఎన్నిక నిర్వహించబడుతోంది. రేపు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని కర్ణన్ తెలిపారు. హైదరాబాద్ అదనపు పోలీసుకమిషనర్ ఇక్బాల్‌తో కలిసి పోలింగ్‌ఏర్పాట్లనుపర్యవేక్షించిన ఆయన, ఓటర్లు ప్రశాంతంగా, నిబంధనలు పాటిస్తూ ఓటు వేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ లో ఇంతవరకు పోలింగ్ శాతం 50 దాటలేదని, ఈసారి ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం 139 ప్రాంతాల్లో 407 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓటర్లు ఓటరు స్లిప్పులతో కాకుండా గుర్తింపు కార్డులతో రావాలని సూచించారు. అనుమానాస్పద ఓటర్ల వివరాలను పూర్తిగా పరిశీలించిన తర్వాత మాత్రమే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఇస్తామని ఆయన తెలిపారు. ఇప్పటివరకు 103 మంది వృద్ధులు ముందస్తుగా ఓటు వేసినట్లు కూడా చెప్పారు. భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం ఉపఎన్నిక ప్రశాంతంగా సాగేందుకు పెద్ద ఎత్తున భద్రతా బలగాలను మోహరించినట్లు అదనపు సీపీ ఇక్బాల్ తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో పారా మిలటరీ దళాలను నియమించగా, 230 మంది రౌడీషీటర్లను ఇప్పటికే బైండోవర్ చేసినట్లు ఆయన వివరించారు. మొత్తం 1,761 మంది పోలీసు సిబ్బంది విధుల్లో ఉన్నారని చెప్పారు. ఇప్పటివరకు తనిఖీల్లో రూ.3.60 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నామని, 27 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## జడ్జీలపై ఆరోపణలు చేస్తే సహించం సీజేఐ

**న్యూఢిల్లీ, నవంబర్ 10:** తీర్పులు తమకు అనుకూలంగా రాకపోతే కొందరు న్యాయమూర్తులపై వ్యక్తిగతంగా, నిరాధార ఆరోపణలు చేయడం ఒకప్రమాదకర ధోరణిగా మారిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తంచేశారు. ఇలాంటి ప్రవర్తనను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని ఆయనస్పష్టం చేశారు. తెలంగాణ హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ మోషుమి భట్టాచార్యపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎన్.పెద్ది రాజు అనే వ్యక్తిపై నమోదైన కోర్టు ధిక్కరణ కేసు విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. పెద్ది రాజు చేసిన వ్యాఖ్యలు న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని, న్యాయమూర్తులపై ఆరోపణలు చేయడం తేలికగా తీసుకోరాదని ఆయన పేర్కొన్నారు. పెద్ది రాజు తరువాత కోర్టుకు క్షమాపణ తెలపగా, ఆయా న్యాయమూర్తి దానిని స్వీకరించారు. దీంతో సుప్రీంకోర్టు ఈ కేసును ముగించింది. అయితే సీజేఐ గవాయ్ మాట్లాడుతూ, "న్యాయవ్యవస్థలో ఉన్నవారు కోర్టుపై గౌరవం చూపడం బాధ్యత. శిక్షించడం కన్నాక్షమించడం చట్టం యొక్కనిజమైనమహిమ"అనిఅన్నారు. అయినప్పటికీ, న్యాయమూర్తులపై ఆరోపణలు చేసే పిటిషన్లపై సంతకం చేసే ముందు న్యాయవాదులు మరింత జాగ్రత్తగా ఉండాలనిఆయనహెచ్చరించారు. ఇలాంటి నిరక్ష్య చర్యలు న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి కేసుతో సంబంధం ఉన్న వివాదంఈ ఘటనకు



నేపథ్యం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసుతో సంబంధం కలిగి ఉంది. ఆ కేసులో హైకోర్టు ఇచ్చిన ఉపశమనంపై పెద్ది రాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పిటిషన్‌లో హైకోర్టు న్యాయమూర్తి పక్షపాతంగా వ్యవహరించారని ఆరోపణలు చేయడంతో కోర్టు తీవ్రంగా స్పందించింది. నవంబర్ 23న పదవీ విరమణ చేయబోతున్న సీజేఐ గవాయ్, న్యాయవ్యవస్థ గౌరవం కాపాడటానికి ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పునరుద్ఘాటించారు.

## మైనార్టీల సంక్షేమం మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్



**హైదరాబాద్, నవంబర్10:** టీమిండియా మాజీ కెప్టెన్, తెలంగాణ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఈరోజు తనశాఖల బాధ్యతలు స్వీకరించారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో కుటుంబ సభ్యులు, ముస్లిం మతపెద్దల ప్రార్థనల మధ్య ఆయన అధికారికంగా విధుల్లో చేరారు. ఆయనకు కేటాయించిన మైనార్టీల సంక్షేమం మరియు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ, తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ గురుతర బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా చిత్తశుద్ధితో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్‌కు పలువురుఅధికారులు, నేతలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమాణ స్వీకారం, శాఖల కేటాయింపు వివరాలు గత నెల 31వ తేదీన అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. రాజ్‌భవన్‌లో ఆయన చేత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. అనంతరం నవంబర్ 4వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు మైనార్టీ సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖలను కేటాయించారు. తాజాగా ఆయన ఈ శాఖల బాధ్యతలను స్వీకరించారు.


## నష్టపోయిన వరద భాదితులకి రూ.10వేలు సాయం

**తిరుమల, నవంబర్10:** తిరుపతి జిల్లా కేవీబీపురం మండలం రాయలచెరువుకు గండిపడడంతో భారీ వరద ముంచెత్తింది. చెరువు నీరు పొంగిపొర్లడంతో ఐదు గ్రామాలు నీటమునిగాయి. ఈ పరిస్థితిని అదుపులోకి తేవడానికి సీఎం చంద్రబాబు ఆదేశాలతో అధికారులు తక్షణమే సహాయక చర్యలు ప్రారంభించారు. సహాయక చర్యల్లో 600 మంది సిబ్బంది కళత్తూరు గ్రామంలో పారిశుద్ధ్య పనులు, బురద తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ చర్యల్లో 600 మంది సిబ్బంది, 5 అగ్నిమాపక వాహనాలు, అలాగే తిరుపతి, శ్రీకాళహస్తి మున్సిపాలిటీల నుంచి వచ్చిన 350 పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొంటున్నారు. ప్రతి ఇంటికి ఐదుగురు సిబ్బందిని కేటాయించి, అడుగున్నర మేర పేరుకుపోయిన బురదను తొలగిస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగంగా వరద వల్ల 100 విద్యుత్ స్తంభాలు, 50 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నప్పటికీ విద్యుత్ శాఖ సిబ్బంది ఇప్పటికే 90 శాతం పునరుద్ధరణ పనులు పూర్తి చేశారు. కొన్ని ప్రాంతాల్లో తడి ఇళ్లు ఉండటంతో విద్యుత్ సరఫరా మరో రెండు రోజుల తర్వాత పూర్తిగా పునరుద్ధరించనున్నారు. బాధితులకు ఆర్థికసాయం, పునరావాసం తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్ స్వయంగా బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. స్థానిక పాఠశాలలో పునరావాసం కల్పించి ఆహారం అందించారు. ప్రతి కుటుంబానికి రూ.10 వేల సాయం, తక్షణ సాయంగా రూ.3వేల నగదు అందజేశారు. పశువులను కోల్పోయిన వారికి మేక, గొర్రెకు రూ.7,500, ఆవుకు రూ.40 వేల, గేదెకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. స్వయం ఉపాధికి చేయూత ప్రభుత్వం బాధిత గ్రామాల్లో స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించేందుకు చేయూత అందించనుంది. ఈ చర్యలతో గ్రామాల్లో సాధారణ జీవనాన్ని త్వరగా పునరుద్ధరించడమే లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నారు. ప్రభావిత



జిల్లాల్లో పంట, మౌలిక వసతుల నష్టం పరిశీలన మొదటి బృందం ప్రకాశం, బాపట్ల, ఏలూరు జిల్లాల్లో, రెండవ బృందం కృష్ణా, తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాల్లో పర్యటిస్తుంది. వీరు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం, మౌలిక వసతుల దెబ్బతినడం, ఇళ్ల నష్టం, రవాణా అంతరాయం వంటి అంశాలను పరిశీలించనున్నారు. ప్రాంతీయ రైతులతో, స్థానిక అధికారులతో సమావేశమై వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోనున్నారు. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్రానికి కేంద్ర సాయం మంజూరయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా తుఫాన్ కారణంగా పెద్ద ఎత్తున పంటలు దెబ్బతినడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రాథమిక నష్టం నివేదికను కేంద్రానికి పంపింది. ఇప్పుడు కేంద్ర బృందాల పర్యటనతో నిజమైన నష్టం వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అధికారులు ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నారు.

## టికెట్ బుకింగ్ వ్యవస్థలో మార్పులు




**న్యూఢిల్లీ, నవంబర్10:** భారత రైల్వేప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతి రోజూ కొత్త మార్గాలను అన్వేషిస్తోంది. రైల్వే టిక్కెట్ బుకింగ్ విధానంలో ఇటీవల పలు మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రయాణికులు సులభంగా, పారదర్శకంగా టిక్కెట్లుపొందేందుకు సాంకేతికతను వినియోగిస్తూ, రైల్వే శాఖ ఆధార్ ఆధారిత ధ్రువీకరణ విధానాన్నితప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. తాజాగా, ఉదయం 8 గంటల నుంచి 10 గంటల మధ్య ఆన్‌లైన్‌లో టిక్కెట్ బుక్ చేయాలంటే ఆధార్ ధ్రువీకరణని స్పష్టం చేసింది. బినామీ ఆధార్ వెరిఫికేషన్ ఉంటే ఈ సమయంలో టికెట్ బుక్ చేయలేరు. అయితే, 10గంటల తర్వాత సాధారణంగాటిక్కెట్ బుక్ చేసుకోవచ్చిన పేర్కొంది. ఈ నిబంధన కేవలం ఆన్‌లైన్‌బుకింగ్ కు మాత్రమే వర్తిస్తుందని ఐఆర్సీటీసీ తెలిపింది. రైల్వే రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్ బుక్ చేసుకునేవారికి ఇది వర్తించదని పేర్కొంది. పీక్ అవర్స్ లో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. దీనిని దళారులు, ఏజెంట్లు సొమ్ము చేసుకుంటున్నారు. పెద్ద మొత్తంలో టికెట్లు బుక్ చేసిరెట్టింపు డబ్బులకు అమ్ముతుంటారు. కానీ, ఆధార్ అథెంటికేషన్‌తో అసలైన ప్రయాణికులకు మాత్రమేటికెట్లులభ్యమై. వ్యవస్థలో పారదర్శకత పెరిగి, అక్రమాలు తగ్గుతాయి.

## మీరు వాడుతున్న మందు నకిలీదా? స్కాన్ చేసి తెలుసుకోండిలా!




**న్యూఢిల్లీ, నవంబర్10:** దేశంలో పెరుగుతున్న నకిలీ మందుల సమస్యను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పెద్ద నిర్ణయం తీసుకుంది. ఇకపై అన్ని ఔషధాల ప్యాకెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించడం తప్పనిసరి చేసింది. ఈ విధానం ద్వారా ప్రజలు తాము కొనుగోలు చేసే మందు నిజమైనదా లేదా సులభంగా తెలుసుకోవచ్చు. ట్రాక్ అండ్ ట్రేస్ పేరుతో ప్రారంభమైన ఈ వ్యవస్థద్వారా మందుల తయారీనుంచి వినియోగదారుడి చేతికి చేరే వరకు పూర్తి వివరాలు పారదర్శకంగా అందుబాటులో ఉంటాయి. ప్యాకెట్‌పై ఉన్న క్యూఆర్‌కోడ్‌ను స్కాన్‌చేస్తే వినియోగదారులు తమ మొబైల్‌తో మందు ప్యాకెట్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే, ఆ ఔషధానికి సంబంధించిన తయారీదారు పేరు, బ్యాచ్ నంబర్, తయారీ తేదీ, గడువు తేదీ, లైసెన్స్ నంబర్ వంటి వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. మొదటి దశలో 300 రకాల మందులకు ఈ నిబంధన వర్తిస్తుంది. క్యూఆర్ కోడ్ లేకపోతే లేదా స్కాన్ చేసినప్పుడు సరైన వివరాలు రాకపోతే, ఆ మందు నకిలీ అయి ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD